# తుపాను



## విలియం షేక్స్‌పియర్



ప్రజాశక్తి బుక్‌హౌస్

# తుపాను

## విలియం షేక్స్‌పియర్

తెలుగు

## లక్ష్మీకాంత మోహన్

ప్రజాశక్తి బుక్‌హౌస్

*ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి*

*కళ్యాణమండపం దగ్గర, హైదరాబాద్-20. ఫోన్ : 040 -27660013*

90607

ప్రజాశక్తి ప్రచురణ సంఖ్య : 1286

ప్రజాశక్తి ప్రథమ ముద్రణ : జూలై, 2013

ప్రతులకు

**ప్రజాశక్తి బుక్‌హౌస్**

**1-1-187/1/2, చిక్కడపల్లి, హైదరాబాద్-20. ఫోన్ : 27608107**

బ్రాంచీలు

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, ఖమ్మం,

హన్మకొండ, నల్గొండ, గుంటూరు, ఒంగోలు

ముద్రణ

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్

# ఈ నాటకంలోని పాత్రలు

| | | |
|---|---|---|
| అలాన్సో | : | నేపుల్సు రాజు |
| సెబాస్టియన్ | : | అతడి సోదరుడు |
| ప్రాస్పెరో | : | మిలాన్‌కి అసలు డ్యూకు |
| ఆంటోనియో | : | అతడి సోదరుడు; అతడి సింహాసనాన్ని అన్యాయంగా ఆక్రమించినవాడు. |
| ఫెర్డినాండు | : | నేపుల్సు రాజు కుమారుడు |
| గాంజలో | : | నిజాయితీ గలవాడు. వృద్ధ సలహాదారు |
| ఏడ్రియన్, ఫ్రాన్సిస్కో | : | ప్రభువులు |
| కాలిబన్ | : | ఒక అనారిక కురూపి బానిస |
| ట్రింక్యులో | : | ఒక హాస్యగాడు |
| స్టీఫనో | : | ఒక తాగుబోతు బట్లరు |
| ఓడ కాప్టెను | | |
| మేస్త్రీ | | |
| నావికులు | | |
| మిరాండా | : | ప్రాస్పెరో కుమార్తె |
| ఏరియల్ | : | ఒక భూతశక్తి |
| ఐరిస్, సిరీజ్, జూనో<br>అప్సరసలు<br>కోతగోసేవారు | \| | భూతశక్తులు |

ఇంకా ప్రాస్పెరోకి పరిచర్యలుజేసే ఇతర భూతశక్తులు.

కథ జరిగే స్థలం :

సముద్రం మీద ఒక ఓడలోనూ, తర్వాత ఒక దీవిలోనూ.

# మొదటి అంకం

## మొదటి రంగం : సముద్రంపై ఒక నౌక మీద. ఉరుములూ, మెరుపులూ, పిడుగుల్తో తుపాను

(నౌక కాప్టెనూ, నావికామేస్త్రీ ప్రవేశం)

కాప్టెను : మేస్త్రీ–

మేస్త్రీ : యిక్కడున్నానండీ. యేం శెలవు?

కాప్టెను: వున్నావు గదా, సరే. నావికుల్తో మాట్లాడు. పని జల్దీగా కానియ్యి. లేకపోతే అటూఇటూ గాకుండా ఇరుక్కుపోతాం. కదలండి, కదలండి. (నిష్క్రమణ)

(నావికుల ప్రవేశం)

మేస్త్రీ: వుషార్, బాబూ, హుషార్! జల్ది, జల్దీ! రెండో తెర చాప జల్దీగా కిందకు దించండి. కాప్టెన్ కాప్టెనేమిటో యీల వేస్తున్నాడు చూడండి–– వూం. పొట్ట పగిలేదాకా యీల వెయ్యి.

(ఆలన్సో, సెబాస్టియన్, ఆంటోనియో, ఫెర్డినాండు, గాంజలో, తదితరులూ ప్రవేశం)

ఆలన్సో: జాగ్రత్త, మేస్త్రీ. కాప్టెనెక్కడున్నాడు? నావికులచేత త్వరత్వరగా పనిచేయించు.

మేస్త్రీ: దయచేసి మీరు కిందకు పొండి.

ఆంటోనియో: కాప్టెనెక్కడున్నాడు మేస్త్రీ?

మేస్త్రీ: ఆయన కేకలు మీకు వినబడటం లేదా? మీరు మా పని చెడగొడుతున్నారు. మీ గదుల్లోకి మీరు పొండి. మా పనికడ్డం తగిలి తుఫానుకు తోడ్పడమాకండి.

గాంజలో: మంచిది. మరేం పర్వాలేదు. శాంతపడు.

మేస్త్రీ: సముద్రం శాంతపడితే మేమూ అప్పుడే శాంతపడతాం. పొండి! రాజంటే యీ రాక్షసి తుఫానుకేం లెక్క? మీ గదులకి పొండి. నిశ్శబ్దం! మాకిబ్బంది కలిగించమాకండి.

గాంజలో: మంచిది. కాని, నౌకమీద వున్నదెవరో కాస్త జ్ఞాపకముంచుకో.

మేస్త్రీ: నా ప్రాణానికంటే యెక్కువైన వారేంగాదు. మీరు లాయరు. ఈ తుఫానును ఆగిపొమ్మని ఆజ్ఞాపించగలిగితే శాంతి ఏర్పర్చగలిగితే, వేము ఒక్కతాడును గూడా ముట్టుకోం. మీ అధికారాన్ని వుపయోగించండి. అది మీరు చెయ్యలేకపోతే, యిప్పటివరకూ బతికి ఉన్నందుకు సంతోషించి మీ గదిలోకి పోయి కూచుని యేదైనా ప్రమాదం వస్తుందేమో అందుకు సిద్ధంగా వుండండి-- హుషార్, హుషార్రా అబ్బాయిలూ!-- మాకడ్డం రామాకండన్నా!

(నిష్క్రమణ)

గాంజలో: వీణ్ణి చూస్తుంటే నాకు చాలా వూరటగా వుంది. జలగండం వాడికేమీ లేనట్లుంది. వాడి స్వభావమే ఫక్తు వురికంబం స్వభావం. కనక ఓ కర్మదేవతా, వాణ్ణి వురితీసే విషయంలో గట్టిగా నిలబడు. వాడి విధాతను మా చేతిలో వురితాడుగా చెయ్యి. వాడికి వురిశిక్ష పడకపోతే ఇక మన పని ఖాళీయే.

(మేస్త్రీ పునఃప్రవేశం)

మేస్త్రీ : రెండో స్తంభం దించెయ్యండి. ఊఁ. జల్దీ, జల్దీ! ఇంకా క్రిందకి, ఇంకా క్రిందకి! పెద్ద దాంతో సమానంగా ఆనేట్లు దించండి. (లోన అరుపు) ఛీ! యీ యేడ్పులకి అంతంలేదు. వీళ్ళకి రోగం రాను. తుపాను కంటే పెద్ద గొంతుతో అరుస్తున్నారు వాళ్ళదంతా మునిగి పోయినట్టు!

(సెబాస్టియను, ఆంటోనియో, గాంజలో పునఃప్రవేశం)

మళ్ళా వచ్చారా? మీకేం పనిక్కడ? అయితే మమ్మల్నిక పనిమానేసి చేతులు ముడుచుకొని కూచోమంటారా. అందరమూ మునిగిపోదామా? మునిగిపోవాలని మీకు వుబలాటంగా వుందా?

సెబాస్టియను: అరే గజ్జికుక్క అరిచినట్టు ఖయ్యోఖయ్యో అంటున్నావేరా అదేపనిగా.

మేస్త్రీ: అయితే మీరే మా పనేదో చూడండిమరి.

ఆంటోనియో: నోర్మూయ్యరా కుక్కా! పొగరుబోతు లంజాకొడకా. మునిగిపోతామనే భయం నీకంటే మాకు తక్కువే వుందిరా.

గాంజలో: వాడు మునిగిపోయే విషయం నేను గ్యారంటీ ఇస్తా. వాడు మునిగి చావకపోతే వొట్టుమరి!

మేస్త్రీ: యెత్తండి, యెత్తండి! స్తంభాలెత్తండి! మళ్ళీ వెనక్కు తిరిగి సముద్రం మీదకి పోవాలి!

(వానకు తడసి, నావికుల ప్రవేశం)

నావికులు: అంతా అయిపోయింది! ప్రార్థన్లు చెయ్యండి, ప్రార్థన్లు! అంతా అయిపోయింది! (నిష్క్రమణ)

మేస్త్రీ: యేమిటీ, ఇక మన పని ఖాళీయేనా?

ఆంజలో: రాజూ, యువరాజూ ప్రార్థన చేస్తున్నారు; మనం కూడా పోయి కలుద్దాం పట్టండి. అందరం ఒక తీరులో వున్నాం.

సెబాస్టియను : నాకు వోర్పూగిర్పూ లేకుండాపోయింది.

ఆంటోనియో: తాగుబోతు వెధవల చేతుల్లో మన ప్రాణాలు పెట్టాం. వీడి మట్టుకు వీడు, యీ పలకమొఖం గాడిద-- అరే, ముందు నువ్వు ఊపిరాడకుండా మునిగిచస్తే బాగుంటుందిరా!

గాంజలో: మరేం పర్వాలా. వాడికి వురితీత తప్పదు ఆరునూరైనా నూరుఆరైనా. (లోన గంద్రగోళపు ధ్వని. భగవంతుడా, రక్షించు, రక్షించు! పడవ పగిలిపోతూంది!-- భార్యాబిడ్డలకు యిదే ఆఖరి శెలవిక! శెలవు. అన్నా, పడవ పగిలిపోయింది. మునుగుతూంది. మునుగుతూంది.)

ఆంటోనియో: అందరం రాజుగారితో పాటే మునిగిపోదాం పట్టండి.

సెబాస్టియను: ముందు ఆయన దగ్గర కడసారి శెలవు తీసుకొందాం పదండి. (ఆంటోనియో, సెబాస్టియనుల నిష్క్రమణ)

## రెండవ రంగం : ఒక ద్వీపం

### ప్రాస్పెరో గుహ ముందు

**(ప్రాస్పెరో, మిరాండాల ప్రవేశం)**

మిరాండా: నాన్నా, నీ మంత్రశక్తి వల్ల యీ భీకర తుపాను నువ్వు తెచ్చివుంటే అది వెంటనే పోయేట్లు చెయ్యి. మిన్ను విరిగి మీదపడేట్టుంది. సముద్రం మింటి యెత్తున వుప్పొంగుతూంది. ఆ తుపానులో చిక్కుకొని సతమతమయ్యే వారిని చూసి వారిలాగానే నేనూ సతమతమయ్యాను. ఒక గొప్ప ఓడ ఆ తుపానులో బదాబదాలై

పగిలిపోవటం నేను చూశాను. అబ్బా, వారి దీనారవాల్తో నా గుండె పగిలిపోయింది! పాపం, వాళ్ళంతా చచ్చిపోయారు. నేనే యే దేవతనో ఐతే ఆ సముద్రాన్నంతా భూమిలోకి ఇంకిపోయేటట్లు చేసి వుండేదాన్ని, ఆ సముద్రం ఓడనూ ఓడలోని వారినీ అలా మింగివెయ్యకముందే.

గాంజలో: ఇప్పుడొక్క అడుగుమేర గట్టినేల దొరికితే- అది యెటువంటి నేలన్నాగానీ, బీడుగానీ పాడుగానీ యేదన్నాగానీ- అందుకు యీ మొత్తం సముద్రాలన్నీ వూరికినే యిచ్చేయమంటే ఇచ్చేస్తా. రాతయెలా వుంటే అలా జరిగితీరుతుంది! కాని గట్టినేలమీద చావాలని నా కోరిక.

(నిష్క్రమణ)

ప్రాస్పెరో: ఊరటపడమ్మా. కీడేమీ జరగలేదనుకో, విచార పడమాక.

మిరాండా: అయ్యో, యెంతటి దుర్దినం ఇది!

ప్రాస్పెరో: కీడేమీ జరగలేదమ్మా. నీ కోసం నా ముద్దుల పట్టివైన నీ కోసం, నా గారాల కుమార్తెవైన నీకోసం, నువ్వెవరవో యేమిటో నేనెవర్నో యేమిటో తెలీని నీ క్షేమం కోసం తప్ప నేను వేరే యేమీ చెయ్యలేదమ్మా. నేనొక చిన్న గుహలో వుండే సామాన్య మనిషినని నువ్వు అనుకొంటున్నావు.

మిరాండా : యెక్కువ తెలిసికొంటే హానేముంది నాన్నా?

ప్రాస్పెరో: నీకింకా యెక్కువ చెప్పే సమయం ఆసన్నమైంది. ఆఁ. ఇలారా. యీ పచ్చడం తీసెయ్యి-ఆఁ. అదీ. (తన పచ్చడం తీసి క్రింద బెడతాడు) నా మంత్రశక్తి ఇక అక్కడ పడి వుంటుంది- కళ్ళు తుడుచుకోమ్మా. ఊరడిల్లు. నీకు అంత విచారం కలిగించిన ఆ ఘటనను నా మంత్రశక్తి చేత సరిజేశాను. అందువల్ల నువ్వు చూస్తుండగా యేడ్చిన

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Tupanu**

* * *